క్లుప్తంగా

ఆధునిక పద్ధతుల్లో పంటలు సాగు చేయాలి

తొర్రూరు: ఆధునిక పద్ధతుల్లో సాగు చేపట్టాలని సమున్నతి వ్యవసాయ సహకార సంస్థ బాధ్యుడు మెండు శ్రీనివాస్ తెలిపాడు. తొర్రూరు రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మండలంలోని మాటేడు గ్రామంలో బుధవారం వ్యవసాయ విధానాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ తిరుపతిరెడ్డి, ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ మంగళపల్లి కృష్ణమూర్తి, వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సహజం

మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజమని డీఈఓ రామారావు అన్నారు. డీఈఓ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గజ్జెల సుభద్ర ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఆమెను సన్మానించారు. అనంతరం డీఈఓ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఉద్యోగస్తులు రాజేశ్వర్‌రావు, మందుల శ్రీరాములు, ఫణి, చంద్రశేఖర్ ఆజాద్, సుధాకర్, షబీర్‌అలీ, సదయ్య, సురేష్, సతీష్, విజయకుమారి, సౌజన్య, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం ఇవ్వాలి



మహబూబాబాద్: అంగన్‌వాడీలకు కనీస వేతనంతోపాటు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి సంపూర్ణ, స్నేహ బిందు డిమాండ్ చేశారు. సీఐటీయూ అనుబంధ తెలంగాణ అంగవాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో డీడబ్ల్యూఓ వరలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఆకుల రాజు, కుంట ఉపేందర్ నాయరాళ్లు సరోజ, మంగమ్మ, అండాలు, ఉమా, మంజుల, సరస్వతి, స్వర్ణలత పాల్గొన్నారు.

గిరిజన సమస్యలు పరిష్కరించాలి



మహబూబాబాద్ అర్బన్: జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్‌ను హైదరాబాద్‌లో బుధవారం కాంగ్రెస్ నాయకుడు శోభన్‌బాబు మార్యదపూర్వకంగా కలిసి బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శోభన్ మాట్లాడుతూ.. దేశంలో ఉన్న గిరిజన సమస్యలను పరిష్కరించాలని ఆయనను కోరారు.

బ్రేక్ ఫెయిల్.. కాల్వలోకి దూసుకెళ్లిన ట్రాక్టర్



గార్ల: ట్రాక్టర్ బ్రేక్ ఫెయిల్ కావటంతో కాల్వలోకి దూసుకెళ్లిన సంఘటన బుధవారం మండలంలోని చిన్నబంజర-అంగోత్‌తండా వై జంక్షన్ వద్ద చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. బంగ్లాతండా నుంచి ముత్తితండా వైపు డ్రైవర్ సోను ట్రాక్టర్‌ను నడుపుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో బ్రేక్ ఫెయిల్ కావటంతో రోడ్డుపక్కన ఉన్న సైడ్ కాల్వలోకి దూసుకెళ్లింది. ప్రమాదంలో డ్రైవర్ సోను స్వల్పగాయాలతో బయటపడ్డాడు.

రిజర్వేషన్ల పితామహుడు సాహూ మహరాజ్

మహబూబాబాద్ అర్బన్: రిజర్వేషన్ల పితామహుడు సాహూ మహారాజ్ అని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు పార్నంది రామయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో బుధవారం సాహూ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు హల్యా నాయక్, ప్రభాకర్, సంజీవ, లచ్చిరాంనాయక్, వీరస్వామి, బద్రినాయక్, మహేందర్, దేవ్‌సింగ్, బావ్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి వార్షికోత్సవం

కురవి: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. బొడ్రాయి ప్రతిష్ఠాపన దాత బుక్క వీరన్న-స్వాతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బొడ్రాయికి జలాభిషేకం చేశారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, నారాయణ రాజేందర్‌కుమార్, నాగేశ్వర్‌రావు, నాగిరెడ్డి, నర్సింహరావు, నాగరాజు పాల్గొన్నారు.

యువత మత్తుకు బానిస కావొద్దు

● అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం



మహబూబాబాద్ అర్బన్: ర్యాలీ నిర్వహిస్తున్న అసోసియేషన్ సభ్యులు



గూడూరులో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



కురవి: మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ కళావతిబాయి



తొర్రూరు: మాట్లాడుతున్న జడ్జి సరిత

మహబూబాబాద్ అర్బన్: యువత మత్తుపదార్థాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దని కాళోజీ వాకర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారుడు మైస శ్రీనివాసులు అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం అసోసియేషన్ సభ్యులు జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియం నుంచి మదర్‌థెరిసా సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సభ్యులు వెంకట్‌రెడ్డి, హట్యానాయక్, విష్ణువర్ధన్, నాగేశ్వర్‌రావు, రాజన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలోని జమాండ్లపల్లి, ఈదులపూసపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కురవి: మండల కేంద్రంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ కళావతిబాయి నేతృత్వంలో ర్యాలీ నిర్వహించి స్థానిక గిరిజన బాలిక ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. మాదకద్రవ్యాలతో యువత జీవితం అంధకారం అవుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ విరాజిత, పాఠశాల హెచ్‌ఎం డీసీఎస్ శర్మ, హాస్టల్ మేట్రిన్ పద్మ, ఏఎన్‌ఎంలు నాగమని, నసీమా, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నెల్లికుదురు: డ్రగ్స్ వద్దు.. ఆరోగ్యమే ముద్దు అంటూ నెల్లికుదురు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, మధు, భాస్కర్, అయిలయ్య, జనార్దన్, షహనాద్ బేగం, రవీందర్, జలాల్ పాల్గొన్నారు.

దోర్నకల్: డోర్నకల్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులు జెడ్పీహెచ్‌ఎస్ నుంచి రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ చేసి, అనంతరం మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, ఉపాధ్యాయులు అంగోత్ లక్ష్మా, రవికుమార్, కమల, శ్రీనివాస్, అప్పిరెడ్డి, సాహెబ్‌అలీ పాల్గొన్నారు.

మరిపెడ: మున్సిపాలిటీ కేంద్రంలోని పలు పాఠశాలల విద్యార్థులు ర్యాలీలు, మానవహారం నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.



నెల్లికుదురు: మండల కేంద్రంలో..



దోర్నకల్: మానవహారం నిర్వహించి, ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



మరిపెడ: మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

మహబూబాబాద్ రూరల్: మాదకద్రవ్యాలు ఆరోగ్యాన్ని, కుటుంబాలను, సమాజాన్ని నాశనం చేస్తాయని కంబాలపల్లి జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం ఎస్.విష్ణువర్ధన్ అన్నారు. బుధవారం పాఠశాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, ఉపన్యాస పోటీలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసరావు, తిరుపతి, శోభారాణి, సతీష్ కుమార్, సోమేశ్వర్, ఝాన్సీ, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మండలంలోని కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక, సీహెచ్‌ఓ మేరీ, హెల్త్ అసిస్టెంట్ దండె శ్రీహరి పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలో జెడ్పీహైస్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సింహారెడ్డి, కుమారస్వామి, కృష్ణవేణి, మధు, యాదగిరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నర్సింహులపేట: పోలీస్, వైద్య శాఖ అధ్వర్యంలో ర్యాలీ తీశారు. డ్రగ్స్ వద్దని.. అరోగ్యం ముద్దు అనే నినాదంతో విద్యార్థులు ర్యాలీ తీశారు.

గూడూరు: ప్రాణాంతకమైన మాదక ద్రవ్యాలను అరికట్టాలని ఎంపీటీసీ కత్తి స్వామి అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ బాలుర, బాలికల హైస్కూల్ విద్యార్థులు మాదక ద్రవ్యాల నిర్మూలనపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎన్‌ఓ రవికుమార్, హెచ్‌ఎం సుజాత, ఉపాధ్యాయులు సదాశివ, హరిశంకర్, శ్రీనివాస్, సునీత, శరత్ బాబు, శ్రీధర్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

తొర్రూరు: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్‌రాజు, ఎంఈఓ గుగులోతు రాము, ఎంఎన్‌ఓ బుచ్చయ్య, హెచ్‌ఎం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్: ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



కేసముద్రం: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

పెద్దవంగర: చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని ఎంపీపీ ఎర్ర సబిత, జెడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి అన్నారు. మండలంలోని వడ్డెకొత్తపల్లితో పాటు మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శ్రీనివాస్, వైద్యులు రాజ్‌కుమార్, మహేందర్ పాల్గొన్నారు.

గార్ల: విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.గోవిందరావు సూచించారు. బుధవారం కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

అధిక ఫీజులను నియంత్రించాలి

మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జంగిలి ముఖేష్ అన్నారు. ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బుధవారం జిల్లాలోని విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేశారు. కార్యక్రమంలో నాయకులు రేవంత్, ప్రవీణ్, సాగర్, కార్తీక్, వెంకటేష్, ఉమేష్, నగేష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి: ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థుల నుంచి వసూలు చేసే ఫీజులపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని, ప్రభుత్వ పాఠశాలలలో కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని ఏబీవీపీ మండల కన్వీనర్ మర్రి శివ అన్నారు. బుధవారం వేబీవీపీ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ చేయించారు. కార్యక్రమంలో సాయి, సంకీర్త్, రుద్రేశ్వర్, మునిశ్వర్, విజయ్, కిరణ్, రామ్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు: ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగధారి సిద్దు డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో పట్టణంలో విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మనోజ్, సాయి, రిత్విక్, రవి, సంతోష్, సాయిచరణ్ పాల్గొన్నారు.



మహబూబాబాద్ అర్బన్: పాఠశాలను బంద్ చేస్తున్న ఏబీవీపీ నాయకులు

పెద్దవంగర: ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బుధవారం మండలంలోని అవుతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో బంద్ చేపట్టి పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని ఇన్‌చార్జ్ హెచ్‌ఎంకు అందజేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు సుధాకర్, విద్యార్థులు సాయి ప్రసన్న చారి, అజయ్, రాజు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలను అరికట్టాలి

కురవి: ఖరీఫ్ సీజన్‌లో నకిలీ విత్తనాలను అరికట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆకుల రాజు డిమాండ్ చేశాడు. బుధవారం మండల కేంద్రంలో ఎస్‌కే మల్సూర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిలీ విత్తనాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. రైతులకు సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు అందజేయాలన్నారు. కార్యక్రమంలో మలిడి కోటయ్య, సుధాకర్, మాలోత్ కిషన్ నాయక్, జంగం ఉప్పలయ్య, కట్ల కృష్ణయ్య, తిరుపతి, గొల్లపల్లి కృష్ణ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

దోర్నకల్: పట్టణంలోని పలు ఎరువులు, విత్తనాల దుకాణాల్లో బుధవారం సహాయ వ్యవసాయ విస్తరణ అధికారులు తనిఖీ నిర్వహించారు. ఏఏఓలు ఎర్ర కర్ణ, చరణ్ పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి విత్తనాల నిల్వలతోపాటు రికార్డులను పరిశీలించారు. దుకాణాల్లో విక్రయానికి సిద్ధం చేసిన వరి విత్తనాల నమూనాలను సేకరించారు.

సమగ్ర వేతన చట్టం తీసుకురావాలి

తొర్రూరు: వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టం తీసుకురావాలని ఏఐపీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. ఈ మేరకు ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయ సిబ్బందికి అందించారు. కార్యక్రమంలో సంఘ డివిజన్ ప్రధాన కార్యదర్శి సెగ్యం యాకయ్య, నాయకులు వెంకటయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

కేసముద్రం: వ్యవసాయ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం కేసముద్రం, ఇనుగుర్తి మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయాల్లో సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రజాపంథా డివిజన్ నాయకుడు రంగయ్య, రాంప్రసాద్, వీరన్న, వీరన్న, నర్సయ్య, వెంకట్రాంనర్సయ్య , ఎల్లయ్య పాల్గొన్నారు.



కేసముద్రం: వినతిపత్రం ఇస్తున్న సంఘం నాయకులు

బయ్యారం: వ్యవసాయకూలీల సంక్షేమం కోసం సమగ్ర చట్టం చేసే వరకు పోరాడదామని ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర నాయకుడు ఉమ్మగాని సత్యం పిలుపునిచ్చారు. సంఘం ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జాని, శ్రీను, వెంకన్న, నారాయణరెడ్డి, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు, నాయకులు

మహబూబాబాద్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి కె.దేవేందర్, కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్, ఎన్‌ఎంఆర్‌లకు ఫిక్స్‌డ్ పే తదితర పద్ధతుల్లో ఉద్యోగులుగా, కార్మికులుగా పని చేస్తున్నారన్నారు. వీరికి రెండో పీఆర్సీలో కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాగన్న, శ్రీనివాస్, కృష్ణ, విజయ్, వెంకన్న, వెంగళ్‌రావు, పద్మ, లక్ష్మి, అచ్చమ్మ పాల్గొన్నారు.

వ్యవసాయ రంగాన్ని రక్షించుకుందాం

నెహ్రూసెంటర్: దేశ భవిష్యత్, కూలీల భద్రత కోసం, రైతుల సంక్షేమం కోసం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తుల నుంచి రక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి అన్నారు. జిల్లా కేంద్రంలో సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వ ప్రయత్నిస్తోందన్నారు. వ్యవసాయరంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ ప్రకారం పంటలు పండించిన రైతులకు మద్దతు ధర చెల్లించాలని, రైతు రుణ విముక్తి చట్టాన్ని పార్లమెంట్‌లో ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గొని ఐలయ్య, మోకాళ్ల మురళీకృష్ణ, పద్మ, బూర్క వెంకటయ్య, తాజ్‌పాషా, నాగేశ్వర్‌రావు, లింగన్న, దేవేందర్, యాదగిరి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భిక్షపతి

అక్రమంగా మట్టి తరలింపు

దంతాలపల్లి: తొర్రూరు మండలం మాటేడు, దంతాలపల్లి మండల శివారులో ఉన్న ఎస్సారెస్పీ డీబీఎం 60 కాల్వకు చెందిన మట్టిని బుధవారం జేసీబీతో 10ట్రాక్టర్లలో అక్రమంగా తరలించారు. ఈ విషయమై ప్రజలు మండలంలోని సంబంధిత అధికారులకు తెలుపగా అది మా పరిధి కాదన్నారు. పెద్దవంగర డీఈ పూర్ణచందర్‌ను అడుగగా అది దంతాలపల్లి పరిధి అని చెప్పాడు. అధికారుల మధ్య సమన్వయ లోపమే మట్టి మాఫియాకు కాసులు పండిస్తుందని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల కనుసన్నలోనే మాఫియ నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మట్టి మాఫియాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఇళ్లు మంజూరు చేయాలి

తొర్రూరు: పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. ఈ మేరకు మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలో ఆర్డీఓ నర్సింగరావుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం రవి మాట్లాడాడు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి వీరన్న, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కమర్షియల్ విద్యుత్ బిల్లులు చెల్లించాలి

గార్ల: నెలల తరబడి పేరుకపోయిన కమర్షియల్ విద్యుత్ బిల్లులను వెంటనే చెల్లించాలని విద్యుత్‌శాఖ ఏఈ మహేందర్‌బాబు కోరారు. బుధవారం ఆయన వినియోగదారులతో మాట్లాడారు. కేటగిరి-2, 3 బిల్లుల బకాయిపై ఉన్నతాధికారుల ఆదేశానుసారం చర్య తీసుకుంటామని తెలిపారు.

'గృహజ్యోతి'ని సద్వినియోగం చేసుకోవాలి

నర్సింహులపేట: అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకంను సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ డీఈ మధుసూదన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో మాట్లాడారు. జీరో బిల్లు రాని వారు తప్పులు ఉంటే ఎంపీడీఓ కార్యాలయంలో సరి చేసుకొని జీరో బిల్లును అందుకోవాలని విద్యుత్ వినియోగదారులను కోరారు. ఎంపీడీఓ శ్రీనువాస్, ఏఈ పాండునాయక్ పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

చిన్నగూడూరు: కూతురే కొడుకై తండ్రికి తలకొరివి పెట్టి రుణం తీర్చుకున్న సంఘటన మండల కేంద్రంలో జరిగింది. మండల కేంద్రానికి చెందిన ఎర్రంశెట్టి రవి(35) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. రవికి కుమారులు లేకపోవడంతో కూతురు అశ్విని తండ్రికి తలకొరివి పెట్టి దహన సంస్కారాలు పూర్తి చేసింది.

ఆలయంలో పూజలు

కేసముద్రం: మండలంలోని అమీనాపురం గ్రామంలో గల శ్రీభూనీల సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనాథ్‌రెడ్డి, శ్రీనివాస్, పరమేశ్వర్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

లీకేజీ నిందితులను శిక్షించాలి

గార్ల: నీట్ పరీక్ష లీకేజీ నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ టీజీఎస్ ఆధ్వర్యంలో బుధవారం గార్లలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్, నాయకులు శాంతికుమార్, ఫూల్‌సింగ్, శ్రీను, రాజేష్, కోటేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక నిల్వలు

మహబూబాబాద్ రూరల్: మండలంలోని వీఎస్ లక్ష్మీపురం గ్రామంలో ఇసుక డంపులను కొందరు వ్యక్తులు అక్రమంగా నిల్వ చేశారు. గ్రామంలోని నరసింహులగూడెం గ్రామానికి వెళ్లే దారిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచగా సంబంధిత అధికారులు ఎవరు పట్టించుకోవటం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

అనుమానాస్పదంగా ఒకరి మృతి

పెద్దవంగర: అనుమానాస్పద స్థితిలో ఓ రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పాచంపల్లి గ్రామానికి చెందిన మేడుదుల పెద్ద వెంకన్న (55) ఉదయం పొలంవద్దకు వెళ్లి పశువులకు మేత వేస్తానని భార్యకు చెప్పి వెళ్లాడు. అక్కడ ఎమైందో స్పృహ కోల్పోయి పడి ఉన్న అతన్ని గమనించిన చుట్టు పక్కల రైతులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. భార్య మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.

న్యాయం చేయాలి

పెద్దవంగర: నీట్ పరీక్ష పేపర్ లీకేజీతో నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని మండల యువజన అధ్యక్షుడు హరికృష్ణ తెలిపాడు. నేడు ఢిల్లీలో చేపట్టిన పార్లమెంట్ ముట్టడికి బుధవారం మండలంలోని యువజన నాయకులు వెళ్లారు.

నాయకులపై కేసులు ఎత్తివేయాలి



నెహ్రూసెంటర్: వామపక్ష నాయకులు, గిరిజన రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని వామపక్ష పార్టీల నేతలు సాదుల శ్రీనివాస్, పెరుగు కుమార్ డిమాండ్ చేశారు. గిరిజన రైతుల పక్షాన పోరాడిన కేసులో భాగంగా బుధవారం కోర్టుకు హాజరైన అనంతరం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో బుధవారం వారు మాట్లాడారు. గిరిజనుల భూముల కోల్పోతున్న గిరిజన రైతులకు సీపీఐ, సీపీఎం అండగా నిలిచి పోరాటాలు చేస్తే అక్రమంగా కేసులు పెట్టారని ఆరోపించారు. పోరాట ఫలితంగానే గిరిజన రైతులకు నష్టపరిహారం చెల్లించారన్నారు. వామపక్ష నేతలు, రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చే శారు. కార్యక్రమంలో రేషపల్లి నవీన్, బానోత్ మంగ్యా, బాలు, వీరు, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.